# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 46 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మే | శుక్రవారం | 16-5 -2025 | వెల : .రూ. 5.00




## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

- అప్పుడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ

ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. -మిగతా 2 లో



## పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన -మిగతా 2 లో



## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానం

- త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువుస
- పత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

కాళేశ్వరం, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు -మిగతా 2 లో



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బీహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు

మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) పాట్నా,
దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని -మిగతా 2 లో



## తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలి

- ఆత్మగౌరవాన్ని పెంచాల్సిందిపోయి ఆత్మాభిమాన్ని తాకట్టు పెట్టడం దారుణం
- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) –హైదరాబాద్
తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఆడబిడ్డల ఆత్మాభిమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందనీ, ఈ విషయంలో తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ అందాల పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విదేశీ వనితల కాళ్లను తెలంగాణ -మిగతా 2 లో

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

### రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?



- రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

న్యూఢిల్లీ, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం -మిగతా 2 లో



## కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ -మిగతా 2 లో

## సున్నా టారిఫ్‌లకు భారత్ అంగీకారం

- నా వల్లే కాల్పుల విరమణ అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఇండియాలో ఐఫోన్ల తయారీపైనా అక్కసు
- యూఎస్‌తో సంక్లిష్ట చర్చలు : విదేశాంగ మంత్రి



న్యూఢిల్లీ మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వాణిజ్య విధానంలో అమెరికాకు భారత్ మోకరిల్లినట్లు తెలుస్తోంది. అమెరికా ఉత్పత్తులకు ఇకపై భారత్‌లో సుంకాలు ఉండవని ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య దేశాల పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో ఖతార్ రాజధాని దోహాలో వ్యాపారవేత్తల ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యారు. ఈ చర్చల్లో ట్రంప్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు భారతదేశంలో ఏదైనా వస్తువు అమ్మడం చాలా కష్టమమన్నారు. తాజాగా తమ దేశం నుంచి -మిగతా 2 లో



## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం

శ్రీనగర్, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జమ్మూకశ్మీర్ అవంతిపారాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం -మిగతా 2 లో

## కర్నాటక తరహాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కర్నాటకలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొంది స్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియా మకం పై గురువారం సచివాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామనీ, అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 17 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఎంపికైన -మిగతా 2 లో

# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి తరువాయి)

వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

(మొదటి తరువాయి)

భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ-విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్ని అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ-గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

(మొదటి తరువాయి)

డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శుత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. -టె-ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు-పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు.

# కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి

(మొదటి తరువాయి)

గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ-సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే.

## తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

ఆడపడుచులతో కడిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేలా వ్యవహరించడాన్ని తప్పుబట్టారు. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, సమక్క సారక్క పోరు గడ్డపై చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్ట కరమని పేర్కొన్నారు. భారతీయు లను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ చరిత్ర అని విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ, తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు.

## సున్నా టారిఫ్‌లకు భారత్ అంగీకారం

(మొదటి తరువాయి)

దిగుమతి చేసేకొనే చాలా రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని చెప్పారు. దీనికి సంబంధించి అమెరికాకు భారత్ ఓ ఒప్పంద ప్రతిపాదన ఆఫర్ చేసిందన్నారు. అది జీరో సుంకాలకు సంబంధించిందని ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు భారత్‌లో ఆపిల్ కంపెనీ కార్యకలాపాల విస్తరణపై కూడా ట్రంప్ అక్కసును వ్యక్తం చేశారు. ఇండియాలో ఐఫోన్ల తయారీ సామర్థ్యాన్ని పెంచకూడదని ఆ కంపెనీ సీఈఓ టిమ్ కుక్‌ను ఆదేశించారు. మరోవైపు తాను చెబితేనే భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. కాల్పులు నిలిపివేయకుంటే రెండు దేశాలతో వాణిజ్యాన్ని నిలిపివేస్తామని హెచ్చరించామన్నారు. దీంతో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని చెప్పారు.

### సంక్లిష్ట చర్చలు : జైశంకర్

ట్రంప్ తాజా ప్రకటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయ న్నారు. అవి సంక్లిష్ట చర్చలన్నారు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరం గా ఉండాలన్నారు. అది జరిగేవరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటే అవుతుందని జైశంకర్ అన్నారు. అయితే.. ట్రంప్ జీరో టారిఫ్ వ్యాఖ్యలను మాత్రం ఆయన ఖండించకపోవడం గమనార్హం

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

(మొదటి తరువాయి)

ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు- ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు- సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపొరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది.

## కర్నాటక తరహాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

(మొదటి తరువాయి)

వారికి తెలంగాణ సర్వే అకాడమీలో శిక్షణ ఇస్తామని తెలిపారు. కర్ణాటకలో అమలవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల ఆ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందనీ, దాని ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 1999 ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం కర్నాటకలో 2005 నుంచి అమలుల్లోకి వచ్చిందని తెలిపారు.ఈ విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ తయారు చేయబడుతుందనీ, ప్రీ-రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి విస్తీర్ణం, టైటిల్ వంటి స్పష్టమైన సరిహద్దు వివరాలుంటాయని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.

# ఇరాన్‌పై ఒత్తిడి కొనసాగిస్తున్న ట్రంప్



**దోహా మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనకు కేవలం రెండు పరిష్కారాలు మాత్రమే వున్నాయని, అవి-అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకోవడం లేదా వైమానిక వాడులు ఎదుర్కొనడం ఈ రెండేనని చెప్పారు. కతార్‌లో వాణిజ్య నేతలతో మాట్లాడుతూ ట్రంప్, ఇరాన్ సమస్యను క్రూరమైన పద్ధతిలో కాకుండా తెలివైన పద్ధతిలో పరిష్కరించాలని భావిస్తున్నామని చెప్పారు. తెలివిగా వ్యవహరించడమా లేక క్రూరంగా వ్యవహరించడమా ఈ రెండే మన ముందున్న ప్రత్యామ్నాయాలని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య ఒప్పందం కుదుర్చుకోవాలని కతార్ అమీర్ షేక్ తమిన్ బిన్ హమద్ కూడా బాగా కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ఆయన నిజంగా పోరాడుతున్నారని, అందుకు ఇరాన్ కృతజ్ఞతలు చెప్పాలని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# చైనా వైమానిక రక్షణ వ్యవస్థను.. జామ్ చేసిన భారత వాయుసేన




**న్యూఢిల్లీ మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత రక్షణ దళం మరో ఘనత సాధించింది. సరిహద్దులో, నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం విజయవంతంగా స్తంభింపజేసింది. దీంతో కేవలం 23 నిమిషాల్లోనే పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) లోని 9 ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని బుధవారం తెలిపింది.కాగా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు ఎలా విజయవంతమయ్యాయో అన్నది భారత్ వివరించింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని గుర్తించడంలో ఎందుకు ఘోరంగా విఫలమయ్యాయో అన్నది విశ్లేషించింది. చైనా తయారీ రక్షణ పరికరాలను భారత వాయుసేన సమర్థవంతంగా జామ్ చేసిందని తెలిపింది. 'పాకిస్థాన్‌లో ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం జామ్ చేసింది. కేవలం 23 నిమిషాల్లోనే మిషన్‌ను పూర్తి చేసింది. భారత్ సాంకేతిక ఆధిపత్యానికి ఇది నిదర్శనం' అని పేర్కొంది. మరోవైపు భారత సాయుధ దళాలు ఉపయోగించిన వంద శాతం 'మేడ్ ఇన్ ఇండియా' వైమానిక రక్షణ వ్యవస్థ అసాధారణంగా పనిచేసిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణులు, టర్కీకి చెందిన 'యిహా' యూఏవీలు, డ్రోన్లు, పాకిస్థాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి రాకెట్లు, క్వాడ్‌కాప్టర్లు, వాణిజ్య డ్రోన్‌లను భారత వైమానిక రక్షణ వ్యవస్థలు ఎలా అడ్డగించి ధ్వంసం చేశాయో అన్నది భారత్ వివరించింది. దీంతో భారత సైనిక స్థావరాలకు ఎలాంటి నష్టం జరుగకుండా నివారించినట్లు వెల్లడించింది

# ఎన్‌ఎల్‌యూ ప్రొఫెసర్‌గా జస్టిస్ చంద్రచూడ్




**మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌యూ) ప్రొఫెసర్‌గా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ గురువారం నియమితులయ్యారు. భారతీయ న్యాయ విద్యలోఇదో వినూత్న అధ్యాయమని ఎన్‌ఎల్‌యూ ఈ సందర్భంగా ప్రకటించింది.జస్టిస్ చంద్రచూడ్ నియామకంతో తమ యూనివర్సిటీ విద్యా విధానం సుసంపన్నం కాగలదని ఎన్‌ఎల్‌యూ వైస్ చాన్సలర్ జీఎస్ బాజ్‌పాయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని ఎన్‌ఎల్‌యూ రాజ్యాంగ అధ్యయన కేంద్రాన్ని నెలకొల్పనున్నది.

# అంతర్జాతీయంగా భారత్ అమెరికా మీద ఆధారపడకుండా తనకున్న వనరులన్నింటిని కూడగట్టుకొని అందనంత ఎత్తుకు వెళ్తుంది అనే అక్కసుతోనే ట్రంప్ అనుచిత వాక్యాలు.



## భారతదేశ అభివృద్ధి: స్వదేశీ గౌరవం, స్వావలంబనకు దారితీసే మార్గం

ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రస్తుతం అతి పెద్ద శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్నది. 2023 గాను, భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 3.73 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో ప్రపంచంలో ఐదవ స్థానంలో నిలిచింది, ఇది 2014లో 1.86 ట్రిలియన్ డాలర్ల నుండి దాదాపు రెండింతల వృద్ధి. ఇది భారతీయ జనాభా (1.43 బిలియన్) యందు సాంకేతిక పురోగతి, సేవా రంగాల విస్తరణ, పరిశ్రమల అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది. అయితే, ఈ పురోగతిని మరింత స్థిరంగా నిలబెట్టుకోవడానికి, మనం స్వదేశీ పరిశ్రమలను బలోపేతం చేయడం, విదేశీ ఆధారిత ఉత్పత్తులను తగ్గించడం అత్యవసరమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, భారతీయ ఉత్పత్తులలో 80 శాతం వరకు స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులు, విదేశీ దిగుమతులపై ఆధారంగా ఉన్నవి. ప్రస్తుతం, భారత్ 600 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ దిగుమతులు చేస్తోంది, వీటిలో టెక్నాలజీ, ఆయిల్, ఫార్మాస్యూటికల్స్ వంటి విభాగాలు ప్రధానంగా ఉన్నాయి. అయితే, మన దేశంలో చిన్న, మధ్యస్థాయి పరిశ్రమల అభివృద్ధి, గౌరవం పొందడంలో కీలకమైన అంశం. భారత్‌లో స్వదేశీ పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చి, 'మేకిన్ ఇండియా' కార్యక్రమంతో 2025 నాటికి 300 బిలియన్ డాలర్ల ఉత్పత్తి గమ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రస్తుతం మార్కెట్ శేర్లు, ఉద్యోగావకాశాలు, ఆర్థిక స్వావలంబనను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతే కాక, భారతీయ ఉత్పత్తులపై వినియోగం పెరుగుతోంది. 2022-23లో గృహ వినియోగ ఉత్పత్తులలో 65 శాతం వరకు దేశీయ ఉత్పత్తుల వినియోగం కనిపిస్తోంది, ఇది గతంతో పోల్చితే 20 శాతం మేర పెరిగింది. ఇది మన ఉత్పత్తులపై గర్వం పెంచడమే కాక, విదేశీ వస్తువులపై ఆధారాన్ని తగ్గించేందుకు దోహదపడుతుంది. అయితే, కొన్ని విదేశీ శక్తులు మన అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రంప్ వంటి రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలతో, మన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. విదేశీ కంపెనీలు భారత్‌లో విరామం లేకుండా పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నప్పటికీ, కొన్ని సమయాల్లో మన పరిశ్రమలను, మన గౌరవాన్ని దృష్టిలో పెట్టకుండా, అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ దృష్టిలో, మనం స్వదేశీ పరిశ్రమలను బలోపేతం చేయడం, మన ఉత్పత్తులపై గర్వం, మన సంప్రదాయాలపై గౌరవం పెంచడం అత్యవసరం. గ్లోబలైజేషన్ కాలంలో కూడా, మన దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇచ్చి, మన ఆర్థిక స్వావలంబనకు దారితీస్తే, మన దేశభవిష్యత్తు మరింత భద్రంగా ఉంటుంది.

**అందుకే, మనం ఈ దిశగా కృషి చేయాలి:**
- స్వదేశీ పరిశ్రమలను మరింత ప్రోత్సహించాలి.
- స్థానిక ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించాలి.
- విదేశీ ఆధారిత వస్తువులు తగ్గించి, స్వదేశీ ఉత్పత్తులపై గర్వించాలి.
- 'మేకిన్ ఇండియా', 'మేడిన్ ఇండియా' వంటి కార్యక్రమాలతో దేశీయ పరిశ్రమలను దృఢపర్చాలి.

**ఈ మార్గంలో మనం సాధించాల్సిన లక్ష్యాలు:**
- 2030 నాటికి భారత జీడీపీ 10 ట్రిలియన్ డాలర్లకు చేరగలదని అంచనా.
- దేశీయ పరిశ్రమల వాటా 60% కు పెంచడం.
- ఉద్యోగావకాశాలు, సంప్రదాయాల పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన సాధించడం.అంతే కాక, మన గౌరవం, మన సంప్రదాయాలు, మన ఉత్పత్తులపై గర్వం పెంచుకోవడమే మన భవిష్యత్తును సజీవంగా ఉంచుతుంది. మనం మన స్వభావాన్ని, మన సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రపంచంలో మన స్థానాన్ని మరింత బలపర్చాలి. భారతదేశ అభివృద్ధి సాధనలో భాగస్వామ్యం, స్వదేశీ గౌరవం, ట్రస్టు, ఆత్మవిశ్వాసం - ఇవన్నీ మన విజయాల మూలస్తంభాలు. మన దేశాన్ని మరింత అభివృద్ధి చేయడమే కాదు, ప్రపంచంలో మన గౌరవాన్ని నిలబెట్టుకోవడం అనేది మన బాధ్యత. మన సంప్రదాయాల, మన ఉత్పత్తులపై గర్వంతో, స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో, మన దేశాన్ని మరింత బలంగా, స్వాభిమానంతో ముందుకు తీసుకెళ్దాం.

**భారతదేశ రక్షణ వ్యవస్థ: స్త్రీశక్తి, సాంకేతికత, దేశభక్తి సమ్మేళనం**

భారతదేశం ప్రపంచంలోని అత్యంత గణనీయమైన సైనిక శక్తి కలిగిన దేశాలలో ఒకటి. భారత ఆర్మీ, నావికా, వాయు సేన, సైబర్ సెక్యూరిటీ విభాగాలు సహా అన్ని రక్షణ రంగాలు అనేక సాంకేతికతలు, సామర్థ్యాలు, శక్తివంతమైన సైనిక సౌకర్యాలు కలిగి ఉన్నాయి. దేశం యొక్క సార్వభౌమ భద్రతకు, స్వావలంబనకు, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత కల్గిన రక్షణ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది.

భారత ద్రవ్యశక్తి మరియు సాంకేతిక పురోగతిభారత రక్షణ రంగంలో స్వదేశీ పరిశ్రమల అభివృద్ధి, ఆధునిక సాంకేతికతలను అన్వేషించడం అత్యంత ప్రాముఖ్యంగా మారింది. 2022-23 ఆర్థిక సంవత్సరం, భారత ప్రభుత్వం దాదాపు 70,000 కోట్ల రూపాయల (ఒకటే 9.3 బిలియన్ డాలర్లు) రక్షణ వ్యయాన్ని ఖర్చు చేసింది, ఇది గతేడాది కన్నా సుమారు 10 శాతం పెరుగుదల.

**స్వదేశీ ఉత్పత్తులు మరియు ఆవిష్కరణలు**

భారత సైనికుల కోసం స్వదేశీ ఉత్పత్తులు ఎంతో కీలకమై పోతున్నాయి. 2023 నాటికి, భారత్ తన సైనిక అవసరాల కోసం 60% వరకు ఉత్పత్తులను స్వదేశీ పరిశ్రమల నుంచి పొందుతోంది. ముఖ్యంగా, బ్రహ్మోస్ అణు వ్యూహాలు, ట్యాంకులు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు, సైనిక గాడ్స్, బ్లాక్ శిప్స్, సైబర్ డిఫెన్స్ సిస్టమ్స్ వంటి రంగాల్లో భారత్ స్వీయ ఆధారితతను పెంచుతోంది.

**ప్రధాన రక్షణ సంస్థలు**
- * DRDO (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డివలప్‌మెంట్ ఆర్గనైజేషన్):లి సాంకేతిక పరిశోధన, ఆవిష్కరణలు.
- Indian Army : భూభాగ రక్షణ, విస్తృత శత్రు విభాగాలు, యుద్ధ సామర్థ్యాలు.
- Indian Navy:సముద్ర రక్షణ, వినియోగ యుద్ధ నౌకలు, అణు నౌకలు.
- Indian Air Force: విమానాలు, యుద్ధ విమానాలు, ఎయిర్ డిఫెన్సు, సైబర్ సెక్యూరిటీ.

**సాంకేతికత, ఆధునిక శాస్త్ర సాంకేతికతలు**
- అణు వ్యవస్థలు: భారత్, కీలకమైన అణు శక్తులకు అనుగుణంగా, అణు శక్తిని స్వీయంగా ఉత్పత్తి చేసే సామర్థ్యం పెంచుతోంది.
- డిజిటల్, సైబర్ డివ్: సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రానిక్ యుద్ధాలు, కృత్రిమ మేధా ఆధారిత సిస్టమ్స్.
- ఆధునిక ఆయుధాలు: ట్యాంకులు, డ్రోన్, సూపర్ యుద్ధ విమానాలు, సరికొత్త రాకెట్ సిస్టమ్స్.

**స్వదేశీ సాంకేతికత అభివృద్ధి**

అగ్నిమిష రాకెట్ సిస్టమ్: 200 కిలోమీటర్ల దూరం వరకు దాడి చేయగలదు.
- పిరేడ్ అల్ట్రా-లైట్ యుద్ధ విమానాలు.
- అర్ధ-సముద్ర యుద్ధ నౌకలులి: సైనిక నౌకల అభివృద్ధి.
- బ్రహ్మోస్ అణు వ్యూహాలు.
- అరుణ సబ్‌మరీన్, యుద్ధ నౌకల అభివృద్ధి.

**భవిష్యత్తు దిశ**

భారత రక్షణ వ్యవస్థ మరింత ఆధునికత, స్వదేశీ పరిశ్రమల అభివృద్ధి, సైబర్ సెక్యూరిటీ, దాని సామర్థ్యాలను విస్తరింపజేసే దిశగా పనిచేస్తోంది. ప్రాజెక్ట్ 75, ప్రాజెక్ట్ 78 వంటి స్వదేశీ నౌకా అభివృద్ధి, ఫైటర్-క్లాస్ జెట్, రాకెట్ సిస్టమ్స్, సైబర్ యుద్ధాలు, డిజిటలైజేషన్ తదితర రంగాలలో భారత్ వేగంగా పురోగమిస్తోంది. భారత రక్షణ వ్యవస్థ, సాంకేతిక పురోగతి ద్వారా, దేశ భద్రతకు నూతన దిశలను తీసుకువచ్చి, ప్రపంచంలో ఒక గౌరవనీయ స్థానాన్ని సాధించుంది. స్వదేశీ పరిశ్రమల అభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలు, దేశభక్తి మన భారతీయ సైనికుల సాధనలకు బలం, విశ్వాసం అందిస్తున్నాయి. మన తరం, మన భవిష్యత్తు రక్షణలో అనుపమానమైన పాత్ర పోషించేందుకు, దేశభక్తి మరియు సాంకేతికతను మరింత అభివృద్ధి చేయాలి.

వ్యాసకర్త
నరేష్ దండు



# సీఎం రేవంత్ రెడ్డి తప్పు ఒప్పుకోవాలి

**హైదరాబాద్‌మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై గురువారం కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వొకేట్‌ను హెచ్చరించిన సుప్రీంకోర్టు, కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించిందని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసిందన్నారు. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని



రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచ గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలని సూచించారు. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచ గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవని హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూములను అమ్మి రూ.10 వేల కోట్ల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమేనని స్పష్టం చేశారు. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనేనని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందేనని కోరారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన రూ.10 వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## 2025 మే 16, శుక్రవారం  తెలుగు పంచాంగం



మాసం పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
చతుర్థి: మే 16, తెల్లవారుజామున 4:03 AM నుండి మే 17, తెల్లవారుజామున 5:13 AM వరకు
నక్షత్రం
మూల: మే 16, మధ్యాహ్నం 4:07 PM వరకు
పూర్వాషాఢ: మే 16, మధ్యాహ్నం 4:07 PM నుండి మే 17, సాయంత్రం 6:01 PM వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:48 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38 PM
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: మే 16, రాత్రి 10:01 PM
చంద్రాస్తమయం: మే 17, ఉదయం 9:04 AM
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:11 AM - 4:59 AM
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:4 AM - 12:38 PM
అమృతకాలం: సాయంత్రం 4:33 PM - 6:18 PM
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:36 AM - 12:12 PM
యమగండం: మధ్యాహ్నం 3:24 PM - 5:00 PM
దుర్ముహూర్తం:
ఉదయం 8:15 AM - 9:07 AM
మధ్యాహ్నం 12:38 PM - 1:30 PM
వర్జ్యం: రాత్రి 11:53 PM - 1:39 AM (మే 17)

# భక్తి భావంతో తల్లిదండ్రుల పాదపూజ





### - సంస్కృతి, సానుభూతికి అద్దం!

**ఆమనగల్లు, మే15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండల కేంద్రంలో సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్ వారి సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్,శృతిలయ కల్చరల్ అకాడమీ,మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్తంగా వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివేక విద్యా భారతి పాఠశాలలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధతో జరిగింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దాదాపు 250 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, తమ పిల్లలకు ఆశీస్సులు అందించారు. తల్లిదండ్రుల పాదాలను తాకుతూ విద్యార్థులు భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం కుటుంబ సంబంధాలను మరింత బలపరచే ప్రక్రియగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి యద్మ మాధవ రెడ్డి,లీలాలక్ష్మారెడ్డి మేడమ్,ప్రముఖ సంఘసేవకులు పాపిశెట్టి శ్వేత రామన్న దంపతులు హాజరై, విద్యార్థులకు మార్గదర్శనం అందించారు. వివేక విద్యా భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్, కరెస్పాండెంట్ శ్రీనివాసులు,మహేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తదితరులు పిల్లలకు తల్లిదండ్రుల ఆశీర్వాదం ప్రాముఖ్యత గురించి స్పష్టంగా వివరణ ఇచ్చారు. శృతిలయ కల్చరల్ అకాడమీ డైరెక్టర్ చిత్తరంజన్ దాసు,ఆచార్య రమేష్ గురూజీ,ఉమాపతి గురుజి విద్యార్థులకు జీవిత పరిపూర్ణతకు తల్లిదండ్రుల ప్రేమను చక్కగా వర్ణిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం,వసంత, కవిత,శ్యామల, నాగార్జున మాస్టర్,దీపక్ మాస్టర్,గోపి మాస్టర్, జంగయ్య,అనిత పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ




**కరీంనగర్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా రజిత ఇంట్లో భక్తిశ్రద్ధతో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.వాసవి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ 26వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా, వాసవి వనిత క్లబ్ ప్రత్యేక పిలుపుతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించింది. వైశాఖమాసం పౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి శాకంబరి ఉత్సవాలు అత్యంత భక్తి భావంతో జరిగింది. భక్తులు సమూహంగా పాల్గొని, లలిత పారాయణం నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక శోభను ఆహ్లాదంగా నిలిపారు. వాసవి క్లబ్, కపుల్స్ క్లబ్ సహకారంతో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జగదీష్,వనిత క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత తదితరులు పాల్గొని వేడుకలను మరింత వైభవంగా మార్చారు.

## వెల్దండలో ఘనంగా బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు






**వెల్దండ, మే 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి తదితరులు పాల్గొని శంకర్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,పర్వత్ రెడ్డి,కొయ్యల పుల్లయ్య,కొమ్ము అంజయ్య,మట్ట భరత్ తదితరులు హాజరై శంకర్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కూడా శంకర్ నాయక్‌ను శాలువాతో సన్మానించారు.

## యువత బలాన్ని పెంచిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్



**మనోహరబాద్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం మే 1 నుండి 15 వరకు సాగింది. విద్యార్థుల మేధాశక్తిని పెంచేందుకు చేపట్టిన ఈ శిబిరం యోగా, ఆటలు, భాషా నైపుణ్యాలు, కళలు వంటి విభిన్న అంశాల్లో శిక్షణ అందించింది. ఈ క్యాంప్‌లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. విద్యతోపాటు భౌతిక ఆరోగ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను బలపరిచేలా రూపొందించిన ఈ శిక్షణ తరగతులు విద్యార్థుల అభివృద్ధికి మేలైన వేదికగా నిలిచాయి. కార్యక్రమానికి ఎంఈవో మల్లేశం సహా ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులకు మార్గదర్శనం అందించారు. 15 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్నాక్స్ అందజేసి, ఆరోగ్యాన్ని ప్రోత్సహించింది. స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన రాజీవ్ యువ వికాస పథకం ఇంటర్వ్యూలు



**వెల్దండ,మే 15( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
వెల్దండ మండల కేంద్రంలో, ఎంపీడీవో కార్యాలయంలో, రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, రాజీవ్ యువ వికాసం పథకం గురువారము ఎంపీ ఓ లక్ష్మణ్ జి ఆధ్వర్యంలో కొనసాగాయి. లబ్ధిదారులు ఎంపిక మూడు రోజులపాటు సాగిన ఎంపిక ప్రక్రియ నేటితో, ముగిసింది. వెల్దండ మండలంలోని రాజీవ్ యువ వికాస పథకం ,. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, 2, 370 మరియు ఇంటర్వ్యూలో పాల్గొన్న అభ్యర్థ లు, 1,674 ఎంపిక ప్రక్రియలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్, మేనేజర్ దేవేందర్ పవర్, పెద్దాపూర్ కెనరా బ్యాంక్ మేనేజర్, కార్యదర్శులు గిరి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండా..!

### -ప్రభుత్వ పెద్దల దృష్టికి బదిలీల సమస్య
### -రెవెన్యూ ఉద్యోగ సంఘాల సమావేశంలో వి.లచ్చిరెడ్డి...



**హైదరాబాద్,మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండాగా చేసుకొని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్దామని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడి? పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఎన్నికల బదిలీలను ఇప్పుడు చేసుకోకపోతే.. భవిష్యత్తులో మరెప్పుడూ కూడా కాదన్నారు. ఈ అవకాశాన్ని రెవెన్యూ ఉద్యోగులుగా మనమంతా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆధ్వర్యంలో వి.లచ్చిరెడి? నేతృత్వంలో రెవెన్యూ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఈరోజు హైదరాబాద్ లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ దృష్టికి బదిలీల అంశాన్ని తీసుకెళ్దామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు. కానీ, అన్నింటి కంటే అతి కీలకమైనది ఎన్నికల బదిలీలేనన్నారు. బదిలీల అంశాన్నే మనమంతా ఉమ్మడిగా ఏకైక ఎజెండాగా రూపొందించుకోవాలని సూచించారు. మన రెవెన్యూ విభాగం వైపు నుంచి ఏకైక అంశంగా ఎన్నికల బదిలీలు ప్రధానమైన డిమాండ్‌గా కమిటీ ముందు పెట్టి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బదిలీలు జరిగి సుమారు రెండేళ్లు కావస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగియగానే సాధారణంగానే జరగాల్సిన డీటీ, తహశీల్దార్ల బదిలీలు నేటికి కూడా కాలేదన్నారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లను తక్షణమే వారి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సకాలంలో బదిలీలు జరుగకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర వేదనకు గురవుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో మన రెవెన్యూ కుటుంబ సభ్యుల బాధలు, ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో మనమంతా రెవెన్యూ కుటుంబంగా ఐక్యతతో ఐఏఎస్ అధికారుల త్రి సభ్య కమిటీ, ప్రభుత్వ పెద్దల దృష్టికి ఎన్నికల బదిలీల అంశాన్నే ఏకైక ఉమ్మడి ఎజెండాగా తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దశల వారీగా ఈ ప్రక్రియను చేపట్టేందుకు సమావేశంలో కార్యాచరణను రూపొందించినట్లుగా చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: **9705770909**

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# అకాల వర్షానికి అన్నదాత ఆగమాగం

-అన్నదాతలను ఆదుకోండి...
భాజపా షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య
-ధాన్యం కొనుగోలు చేయాలని
రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా...
-ధాన్యం కొనుగోలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం
-రైతును పట్టించుకోకపోతే లోకమే లేదు....
అసలు రాజ్యమే లేదు
-రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన
ఎవసం బాగుపడినట్లు చరిత్ర లేదు
-బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య



**షాద్ నగర్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మనుషుల దగ్గర ఎన్ని కోట్లు ఉన్నా, బంగారు ఆభరణాలు ఉన్న, మణి మాణిక్యాలు ఉన్న మనిషి బ్రతకడానికి జీవించడానికి, తినడానికి అన్నం అవసరం ఉంటుందని, అలాంటి అన్నాన్ని పండించే రైతుకు అన్యాయం జరుగుతుందని, అకాల వర్షాల పట్ల అన్నదాతకు తీవ్ర నష్టం జరిగిందని, రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని బిజెపి షాద్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య అన్నారు. ఈరోజు షాద్‌నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో బీజేపీ పరుఖ్‌నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్, పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో, షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందే బాబయ్య రైతులను పరామర్శించారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి నష్టపోయిన ఘటనలపై పరిశీలన జరిపారు. మార్కెట్ యార్డులో నష్టపోయిన పంటలను, అక్కడే గడుపుతున్న రైతుల సమస్యలను నేరుగా విని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, "రైతు ఏడ్చినా రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవసం బాగుపడిన చరిత్ర లేదు. రైతు పెంచిన పంటపై మక్కువ, తండ్రికి కొడుకుపై ఉండే ప్రేమకంటే తక్కువ కాదు" అన్నారు. మార్కెట్ యార్డ్‌లో 8 -10 రోజులుగా వడ్లు పెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు ఈరోజు రాత్రి వర్షంలో తడిసి ధాన్యంతో రైతులు విలవిల్లాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకుండా నిర్లక్ష్యం చూపుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని తడిచిపోయినా సరే ఒకే ధరతో కొనుగోలు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అన్నదాతకు న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో గిట్టుబాటు ధరగా క్వింటాలకు ?2300 కేటాయించింది. కానీ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటను సరిగ్గా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రైతుల కష్టాన్ని పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వి ఉత్తమాటలే అంటూ మాటలు అంటూ ఎండిన వడ్లా %-% నానిన వడ్లా అన్న తేడా లేకుండా ఒక్కటే ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే బీజేపీ రైతులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనకు దిగుతుందని బాబయ్య హెచ్చరించారు. ఈ విషయంపై ప్రస్తుత ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకోవాలని అందే బాబయ్య ఎమ్మెల్యేకు రైతుల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్చాల మురళి, ప్యాట అశోక్, వంశీకృష్ణ , కుర్మయ్య ప్రశాంత్ , రాము, రిషికేశ్, జమ్ములనరసింహ, అంజి, శివలింగం, కృష్ణ హనుమంత్ శివశంకర్ అజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధ ఆశ్రమంలో పండ్లు ,బ్రెడ్ పంపిణీ




**కల్వకుర్తి, మే 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో గల వృద్ధ ఆశ్రమంలో కల్వకుర్తి ఎస్ఐ మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి జన్మదిన సందర్భంగా తిలక్ నగర్ కాలనీ కి చెందిన యువకులు వృద్ధ ఆశ్రమంలో బియ్యం,పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.. అంతకుముందు ఎస్సై మాధవ రెడ్డి తో ఆశ్రమంలో కేక్ కట్ చేపించి,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాధవ రెడ్డి తో వృద్ధులకు 50 కేజీల బియ్యాన్ని అందించారు.వృద్ధ ఆశ్రమంలో వేడుకలు జరపడం ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రవి యాదవ్,కరుణాకర్ రెడ్డి,రాంరెడ్డి,భరత్ గౌడ్,శ్రీను,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో నీటి సమస్యకు పరిష్కారం

- 40 హెచ్‌పి మోటార్లు ఏర్పాటు



**అమ్రాబాద్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అమ్రాబాద్ మండలం దోమలపేట గ్రామంలో నీటి సమస్య గత కొద్ది రోజులుగా గ్రామస్థులకు ముప్పుతిప్పలు పెడుతోంది. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. ప్రత్యేక చొరవ తీసుకుని ఇరిగేషన్ కంట్రోల్ డిపార్ట్మెంట్ అధికారులతో సంప్రదించి, 40 హెచ్‌పి మోటార్లను ఏర్పాటు చేయించారు. ఈ కొత్త మోటార్లను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,సీబీఎం చైర్పర్సన్ అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపులు సీజ్

**పాపన్నపేట, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్?లను గుర్తించి సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు గురువారం మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో ని పంట పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా నిల్వ ఉంచిన 12 ఇసుక దప్పులను సుమారు 25 ట్రాక్టర్ల ఇసుకను రెవిన్యూ అధికారులు గుర్తించి సీజ్ చేయడం జరిగిందని తాసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన నిల్వచేసిన చట్టపరంగా చర్యలు తప్పవని వారు హెచ్చరించారు

# శాతవాహన యూనివర్సిటీలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ అనుమతి రావడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం

-ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం..
-న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి...
-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.....





**కరీంనగర్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూశాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు , లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా యువత న్యాయవిద్యను అభ్యసించి సమాజానికి దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని దానికోసం ఈ న్యాయ కళాశాల వర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లి, సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ బండి సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిందన్నారు. లా కాలేజీ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టు పట్టి సాధించారని, ముఖ్యంగా బండి సంజయ్ కృషికి, వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ శాతవాహన వర్శిటీకి లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు, విద్యా సంవత్సరం(2025-26) నుండి ఎల్.ఎల్.బి కోర్సు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రోగ్రాం అనంతరం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు, ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ , చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము, అడిచర్ల రాజు, మామిడి చైతన్య, దేవిశెట్టి నవీన్ కుమార్ జంగంపల్లి కుమార్ బండారి గాయత్రీ దేవి , మల్లేశం, వాసు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ విగ్రహం ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**మిర్యాలగూడ ప్రతినిధి మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



నిర్మల్ జిల్లా మిథుల్ నియోజకవర్గంలోనీ బిరారం గ్రామంలోని బుద్ధ విగ్రహం ధ్వంసం చేసి, దళితులపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి బిరారం గ్రామంలో బుద్ధ భక్తులు గౌతమ బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు మరియు అధికారులను సంప్రదించి పూజలు నిర్వహిస్తుండగా అగ్రకులస్తులు దాడి చేసి, కులం పేరుతో దూషించి భౌతికంగా గాయపరిచారని కుల సంఘాలు తీవ్రంగా ఖండించారు. విక్రమ్ దంతం చేసి నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించి యధా స్థానంలో విగ్రహాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, వస్కుల మట్టయ్య, పరశురాం, మల్లయ్య, కాంతయ్య, మాడుగుల శ్రీను, తాళ్లపల్లి రవి, అంజయ్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 20 న సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

**-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**




**కరీంనగర్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, రైతు కార్మిక వ్యతిరేక విడానాలకు నిరసనగా ఈ నేల 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ చాయ్ వాలా పేరుతో దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, హక్కులను హరిస్తున్నారని,44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తెచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను అదాని, అంబాని లకు కట్టబేడుతున్నారని ఆరోపించారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద బడుగు బలహీన వర్గాలకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేసి కోట్లాది మంది కూలీలకు పని కల్పిస్తుంటే నరేంద్రమోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నారని,పని రోజులు తగ్గిస్తున్నారని, పని ప్రదేశాల్లో పనికి ముందు పనికి తర్వాత కూలీలను ఫోటో అప్లోడ్ చేసే విదానాన్ని తెచ్చారని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, రోజు వారి కూలీ 600 చెల్లించాలని, వేసవి భృతి యధావిధిగా కొనసాగించాలని,పని ప్రదేశాల్లో కొలుతలు లేకుండా పని కల్పించి బిల్లులు చెల్లించాలని,ఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయడం ఆపాలనే, ఉపాధి కూలీలకు ఇన్స్యూరెన్స్ అవకాశం కల్పించాలని, ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్రలను మానుకోవాలని కోరుతూ 20 వ తేదీన కూలీలు ఉపాధి హామీ పనులను బంద్ చేసి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి కె యం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, ఏ ఐ ఏ డబ్లు యు జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి.... అధికార దాహంతో బిఆర్ఎస్ లోకీ వెళ్లావు

**సబిత ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కులేని లేదు - దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం,మే15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ లోని నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...... కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి లేదు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటి లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణి చేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు.మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వందల కోట్లతో అభివృద్ధి జరగడం. మరియు స్కిల్ యూనివర్సిటీ ఫ్యూచర్ సిటీ వంటి పనులనుమతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేస్తూ నిందలు వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు వీరు ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో వీరికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం, విద్యుత్, గ్యాస్, అందిస్తుందని సన్నాబియ్యం పంపిణి చేస్తుండటం జిర్ణించుకొని సబితమ్మ విమర్శలు చేస్తుండన్నారు.గత 15 నెలలుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యేగా మీ చేతుల మీదుగా ప్రజలకు అందిస్తుంది కనిపించడం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 56 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు, జల్ పల్లి లో ఎన్నికల ముందు వేసిన శిలాఫలకాల అభివృద్ధి ఎక్కడ ఉందన్నారు.ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటినుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఎన్ని అభివృద్ధి పనులకు సిఫారసు చేశారో తెలపాలని లేదా మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా రాజకీయంగా హెూదాలు కల్పించింది మర్చిపోయి, ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, 2018 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి అధికార దాహంతో ఆనాటి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళి మంత్రి అయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర వారిదన్నారు. నోటి నుండి కాంగ్రెస్ పార్టీ అనే పదాన్ని కూడా ఉచ్చరించే నైతిక అర్హత లేని వ్యక్తి ఎవరైనా రాష్ట్రంలో ఉన్నారంటే వారు మన స్థానిక శాసన సభ్యురాలని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షైక్ జహంగీర్, తయ్యాబ్ దహని, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, బి యాదగిరి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం మాజీ మంత్రి సబిత

**-మహేశ్వరంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**మహేశ్వరం,మే15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. అయితే ఈ సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆమె మాట్లాడుతూ "ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా? ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధి, బంగారం, నగదు సహాయం వంటి అనేక గ్యారంటీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అమలు జరిగనదేదీ లేదు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు 180 తులాల బంగారాన్ని ఈరోజు చెక్కులు అందుకున్న వారికి ఈ ప్రభుత్వం బాకీ ఉందని ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 75 సంవత్సరాల చరిత్ర తిరగరాసీనా కోలనుగూడ బీరప్పజాతర ......



**మహేశ్వరం,మే 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలో కొలనుగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవీల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతకుముందు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించి అమ్మవారికి స్వామివార్లకు కళ్యాణ మహెూత్సవం జరిపించడం జరిగింది ఈ సందర్భంగా బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రత్యేక పూజలు భక్తులు మధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు అనంతరం మహెూత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హిందూ సంప్రదాయాలను కార్యక్రమాలను ప్రజల ఐక్యతను సంస్కృతులను గ్రామాలలో విలువలను పెంచుతాయి అని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమానికి కురుమ కులస్తులు పెద్ద కురుమ బండ శ్రీనివాస్,కురుమ సెల్వాజీ,రాసూరి కరణ్,కురుమ బండ వేణుగోపాల్ కృష్ణ, కురుమ బండ రాజు,కురుమ గోరికలబీరప్ప కురుమ బండ మల్లేష్ ,కురుమ కర్రే రామకృష్ణ ,బండ వేణు ,కురుమ బండ మహేందర్ మరియు కందుకూరు మండలం వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులు శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి వేషాధారణలతో కులం కూడా గ్రామం అంగరంగ వైభవంగా జరిగింది.

# నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

**- భూమి పూజలో పాల్గొన్న కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్**



**మహేశ్వరం,మే15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నొజిగూడ గ్రామం నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ . ఈ కార్యక్రమం లో అన్నోజిగూడ మాజీ సర్పంచ్ దశరథ్ కాంగ్రెస్ మండల్ నాయకులు ఢిల్లీ కృష్ణ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు లు సుధాకర్ లబ్ధిదారులు సవిత శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో మానుకోట ను మొదటి స్థానం నిలపడం అభినందనీయం

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్.**

**మహబూబాబాద్, జిల్లా మే15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గతంలో మానుకోట జిల్లా 10వ తరగతి ఫలితాలలో రెండు పదుల పై స్థానంలో ఉండగా, ఈసారి ప్రస్తుత విద్యాశాఖ అధికారి డి. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక టీం వర్క్ గా జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ బృందం అంతా కలిసి జిల్లాని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడం, ఇది సమైక్య కృషికి ఫలితం అని, కీలక పాత్ర పోషించిన విద్యాశాఖ అధికారి అభినందనీయులని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. పదిలో పదిలమైన స్థానాన్ని నిలపడం కోసం సర్వత్ర పనిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆధ్యాత్మికవేత్త డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, ఆరోగ్య మిత్ర ప్రతినిధి వెనగంటి శుభ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించండి

**- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి భూ బాధితుల వినతి**



**ఆమనగల్లు, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్ పట్టణంలోని మాడుగుల రహదారిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ బాధితులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని గురువారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో కలిశారు. నగరంలోని ఎంపీ నివాసంలో బాధితులు కలిసి కళాశాల భూమికి హక్కు కలిగిన తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వినతిని అందించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించి బాధిత కుటుంబాలకు, విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి అందించిన వారిలో భూ బాధితులు లండం చిన్న జంగయ్య, యాదయ్య, మల్లేష్, గిరి, తదితరులు వినతిని అందించారు.

## ప్రతిభతో ఆకట్టుకున్న కీర్తనుఅభినందించిన అధికారులు




**అబ్దుల్లాపూర్ మేట్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మేట్ మండలం పెద్ద అంబర్పేట్ లో జరుగుతున్న ఇన్ సర్వీస్ సోషల్ టీచర్స్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థిని కీర్తన తన అసామాన్య ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందింది. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలకు చెందిన కీర్తన ప్రపంచంలోని దాదాపు 200 దేశాల పేర్లు,వాటి రాజధానులు,భారతదేశ రాష్ట్రాలు,వాటి రాజధానులు అతి తక్కువ సమయంలో అద్భుతమైన స్పష్టతతో పేర్కొంది. ఆమె వినసొంపైన ప్రదర్శనకు హాజరైన అధికారులు అభినందనలు తెలియజేసి, సామాజిక విద్యా ఉపాధ్యాయుడు రామును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జగదీశ్వర్,మహిపాల్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,శ్రీశైలం,కిరణ్,పూజారి రమేశ తదితరులు పాల్గొని కీర్తన ప్రతిభను కొనియాడారు.

## ఆర్టీఐ రక్షక్ మహిళా శిశు రక్షణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కళ్లెం ధర్మనీల



**చౌటుప్పల్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

యాదాద్రి జిల్లా ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ అధ్యక్షురాలుగా సేవలు అందిస్తున్న రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కళ్లెం ధర్మనీలను తన సేవలను గుర్తించి ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ కళ్లెం ధర్మనీలను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ ఉపాధ్యక్షురాలు గా నియమించడం జరిగింది. ధర్మనీల మాట్లాడుతూ మహిళల హక్కులు శిశు రక్షణ విషయంలో ఈ చట్టం ను ఉపయోగించి విద్య, ఆరోగ్యం వారికి పక్క అమలు జరిగేలా చూస్తూ అలాగే సమాచార హక్కు చట్టంను అమలుకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ నావంతు బాధ్యతగా సంస్థ బలోపేతంకై కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం

**- ఎమ్మెల్యే సబిత**

**మహేశ్వరం,మే15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.....రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్‌గా స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది.తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి



రుద్రమదేవి, సమ్మక్క - సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన, అవమానకరమైన ,అత్యంత హీనమైన చర్య..యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు.గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని ఎమ్మెల్యే సబిత హెచ్చరించారు..

## బూర్గుల గ్రామ జాతీయ బీసీ సేన కమిటీ అధ్యక్షులుగా మాధవి, ఉపాధ్యక్షులుగా మంగలి పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శిగా చాకలి జంగమ్మ నియామకం

**-ఫరూక్ నగర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా స్రవంతి రాజ్**

**ఫరూక్ నగర్, మే 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఫరూక్ నగర్ మండల జాతీయ బీసీ సేన మహిళ అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఫరక్ నగర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా స్రవంతి రాజ్ ఎన్నుకోనీ నియామక పత్రాన్ని అందజేయడం జరిగినది. బూర్గుల గ్రామంలో మహిళా గ్రామ కమిటీ ఎన్నిక జాతీయ బిసి సేన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జలజ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మహిళా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి మన బూర్గుల గ్రామానికి వచ్చిన ఇంతమంది మహిళలకు ధన్యవాదాలు తెలియజేస్తూ జాతీయ బిసి సేన బీసీలందరూ ఏకం కావడానికి ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా ప్రతి ఒక్కరికి అవగాహన ఏర్పాటు



చేసి వెనుకబాటు లేకుండా ప్రతి ఒక్కరూ ముందుకు సాగి బీసీలందరూ ఏకతాటిగా రావాలని పిలుపునిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, జిల్లా నాయకులు సదర్ శ్రీను, జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు జలజ, చౌదర్ గూడా మండల అధ్యక్షులు జయ, టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , అనంత చారి మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షులుగా మాధవి ఉపాధ్యక్షులుగా మంగలి పార్వతమ్మ ప్రధాన కార్యదర్శిగా చాకలి జంగమ్మ కార్యదర్శిగా పోతురాజు నరసమ్మ సహాయ కార్యదర్శిగా భాగమోని అనిత కోశాధికారిగా సత్యమ్మ సహాయ కోశాధికారిగా స్వరూప గౌరవ అధ్యక్షురాలుగా రాములమ్మ కార్యదర్శి వడ్ల స్వరూప ఎన్నిక చేయడం జరిగినది.

# ఎంపీ వద్దిరాజు చేయూత

**హైదరాబాద్,మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని, దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు.అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్తోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే



తుది శ్వాస విడిచారు.విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో,ఎవరిని కలవాలో,అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్తోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది.ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు.ఇందుకు గాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు.దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది.శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు,స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**టేక్మాల్ ప్రతినిధి మే 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహా గారి కూతురు త్రిష రాజనర్సింహ అన్నారు. గురువారం రోజు టేక్మాల్ మండలం పరిధిలోని కుసంగి గ్రామానికి చెందిన పీరని ప్రమీల అనే పేద మహిళలకు రాజనర్సింహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ వారి యొక్క కుటుంబ పరిస్థితిని త్రిషమ్మ గారికి వివరించారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయం అందజేశారు.అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందజేసిన త్రిషమ్మ గారికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ కుసంగి గ్రామ పెద్దలు,యువజన నాయకులు ప్రేత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు రామగాళ్ల అంజయ్య,గ్రామ పార్టీ అద్యక్షులు సుబ్బారావు,పెద్దలు మొగుల్ రెడ్డి,నారాయణ గౌడ్,డాకూరి లక్ష్మయ్య,సత్య గౌడ్,బేగరి గోపాల్, బాలుసాయిని పొచయ్య,బుడ్డోళ్ల సంగయ్య,కర్రోల్ల మొగులయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,రాజు,గంగయ్య,యాదయ్య,బాల్ రాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# క్రికెటర్ తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ స్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొట్టేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లదించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.




# ఓజీ నుంచి క్రేజీ అప్‌డేట్..!

పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమా ఓజీ. రాజకీయాల్లో బిజీగా మారిన తర్వాత పవన్ వెండి తెరపై పెద్దగా కనిపించలేదు. అయితే ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు పవన్. ప్రస్తుతం పవన్ నటిస్తున్న చిత్రాల్లో ఓజీ ఒకటి. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సంబంధించిన ఫ్రీలుక్ ఇప్పటికే చిత్రంపై భారీగా అంచనాలను పెంచేసిన విషయం తెలిసిందే. ఆ తరవాత విడుదలైన గ్లింప్స్ వీడియోతో టాలీవుడ్‌ను మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నిజానికి ఈ సినిమాను గతేడాది విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా మారడంతో సినిమా విడుదల వాయిదా పడింది. ఇటీవల కొన్ని వారాలుగా షూటింగ్ నిలిచిపోయిన ఈ చిత్రం తిరిగి సెట్స్ పైకి వచ్చేసింది. కెమెరా టీమ్‌లోని ఒక సభ్యుడు ట్విట్టర్ ద్వారా "ఈ రోజు OG షూటింగ్ తిరిగి మొదలైంది" అంటూ ఓ ట్వీట్ చేయగా, అదే ట్వీట్‌ను DVV ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా రీట్వీట్ చేస్తూ "మళ్లీ మొదలైంది.. ఈసారి మోగిపోద్ది" అంటూ పవన్ ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం రేపింది. దీంతో '#OGisBack ' అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. గతంలో 'పంజా' సినిమాలో కొద్దిగా గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్ర చేసిన పవన్, ఈసారి పూర్తి స్థాయి బ్రూటల్ గ్యాంగ్‌స్టర్‌గా తెరపై సందడి చేయనున్నారు. అంతే కాదు, ఈ చిత్రంలో పవన్ మూడు విభిన్న పాత్రలతో కనిపించబోతున్నట్లు సమాచారం.

# 'స్పిరిట్' కోసం 20కోట్లు?

అగ్ర కథానాయికలు సాధారణంగా పదికోట్ల లోపే పారితోషికాన్ని అందుకుంటారు. పాన్ ఇండియా ట్రెండ్ వల్ల ఇటీవలి కాలంలో వారి రెమ్యునరేషన్స్‌లో భారీ పెరుగుదల కనిపిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమా కోసం బాలీవుడ్ అగ్ర నాయిక దీపికా పడుకోన్‌కు 20కోట్ల పారితోషికాన్ని ఆఫర్ చేశారని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్నది. ఒకవేళ ఇదే గనుక నిజమైతే ఇప్పటివరకు అత్యధిక పారితోషికం అందుకున్న కథానాయికగా దీపికా రికార్డుల్లోకెక్కడం ఖాయమంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' తెరకెక్కనుంది.వచ్చే నెలలో సెట్స్‌మీదికి వెళ్లనుందని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్, అలియాభట్, రష్మిక మందన్నతో పాటు పలువురు అగ్ర నాయికల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పటివరకు అధికారికంగా ఎవరినీ ఖరారు చేయలేదు. తాజాగా దీపికా పడుకోన్ పేరు తెరపైకి వచ్చింది. ఆమె ఈ సినిమా కోసం 20కోట్ల భారీ పారితోషికాన్ని డిమాండ్ చేసిందని, మేకర్స్ కూడా అంతమొత్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ప్రభాస్-దీపికా కలిసి నటించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో అపూర్వ విజయం సాధించింది.




# యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'వర్జిన్ బాయ్స్'

ఫ్యామిలీతో చూసే సినిమాలు కొన్ని ఉంటే... స్నేహితులతో కలిసి చూసే ఫిలిమ్స్ కొన్ని ఉంటాయి. యూత్ చూసే మూవీస్ కొన్ని ఉంటాయి. 'వర్జిన్ బాయ్స్' అయితే యూత్ చూసే సినిమా అని చెప్పాలి. గీతానంద్, మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'వర్జిన్ బాయ్స్'. ఇందులో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షులా, సుజిత్ కుమార్, అభిలాష్ ఇతర ప్రధాన తారాగణం. ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ. ఈ సినిమాకు దయానంద్ దర్శకత్వం వహించారు. రాజ్ గురు ఫిల్మ్స్ పతాకం మీద రాజా దరపునేని ప్రొడ్యూస్ చేశారు. ఈ మూవీ టీజర్ తాజాగా రిలీజ్ అయ్యింది. అవుట్ అండ్ అవుట్ యూత్ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'వర్జిన్ బాయ్స్'ను తీసినట్టు టీజర్ చూస్తుంటే అర్థం అవుతోంది. రొమాన్స్ అండ్ అడల్ట్ కామెడీని గట్టిగా దట్టించారు. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌లో జోష్ పెంచగా... వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. గీతానంద్, మిత్రా శర్మ మధ్య కెమిస్ట్రీ యూత్ ఆడియన్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మోడ్రన్, న్యూ ఏజ్ కాలేజీ లైఫ్ - యూత్ లైఫ్ స్టైల్ చూపించే సినిమా అని అర్థం అవుతోంది. 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీహాన్ క్యారెక్టర్ కామెడీ టైమింగ్ జనాలకు నచ్చేలా ఉంది. వేసవిలో 'వర్జిన్ బాయ్స్'ను థియేటర్లలోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'వర్జిన్ బాయ్స్' నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ... "యూత్ అందరికీ కనెక్ట్ అయ్యేలా మా సినిమాను తీర్చిదిద్దాం. గతంలో వచ్చిన యూత్ ఫుల్ సినిమాలకు భిన్నంగా కొత్త కథతో ఈ సినిమా తీశాం. రొటీన్ మూవీ అన్నట్టు కాకుండా మిగతా సినిమాలకు భిన్నంగా ఉంటుందీ సినిమా" అని చెప్పారు.



# రొమాంటిక్ సీన్స్‌తో ఇరగదీశారు



బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా యువ నటుడు ఇషాన్ ఖత్తర్ తో కలిసి నటించిన 'ది రాయల్స్' వెబ్ సిరీస్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ సిరీస్‌లో ఇద్దరి మధ్య ఇంటిమేట్ సీన్స్‌పై నెటిజన్ల కామెంట్లు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ వెబ్‌సిరీస్‌లో తన కన్నా ఆరేళ్ల చిన్నవాడైన ఇషాన్ ఖత్తర్‌తో రొమాన్స్ చేయడం ఎలా అనిపించింది? అనే ప్రశ్నకు భూమి పెడ్నేకర్ స్పందిస్తూ "ఇంటిమేట్ సీన్స్ చేయడం అనేది చిన్న విషయం కాదు. ఆ సన్నివేశాల్లో కంఫర్ట్ ఫీలయ్యేలా ఇద్దరం ముందే బంధం పెంచుకున్నాం. ఇషాన్‌కి నేను కంఫర్ట్‌గా ఫీలయ్యాను కాబట్టి ఆ సీన్స్ నేచురల్‌గా వచ్చాయి" అంటూ చెప్పింది. భూమి పెడ్నేకర్ (34), ఇషాన్ ఖత్తర్ (28) మధ్య దాదాపు 6 ఏళ్ల వయసు తేడా ఉన్నా, స్క్రీన్‌పై ఇద్దరూ రొమాంటిక్ సీన్స్‌తో ఇరగదీశారని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సిరీస్ ట్రైలర్, సీన్స్ క్లిప్స్ నెట్టింట వైరల్ అవుతూ ట్రెండింగ్‌లో ఉన్నాయి.